

# లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

- గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి
- నేటి నుంచి షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి
- అర్హులైన సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యం
- అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి
- ప్రజావాణికి 56 దరఖాస్తులు

: సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు

8

తెలుగు డైలీ డిజిటల్
సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, జనవరి 21, 2025 | సంపుటి-1 సంచిక-40 పేజీలు - 09
The Largest Readers Local Digital



# విద్యారంగం అభివృద్ధికి పెద్దపీట

- అందోల్ ను ఎడ్యుకేషన్ హబ్ గా మారుస్తా
- కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- బాలికల విద్య ప్రోత్సానికి ప్రత్యేక చర్యలు
- ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన వసతులకోసం ప్రత్యేక చర్యలు
- వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహా
- మునిపల్లి, రాయికోడ్ మండలాలలో మంత్రి సుడిగాలి పర్యటన

8

అందోల్ లోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల మెరుగు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం మునిపల్లి, రాయికోడ్ లో మంత్రి సుడిగాలి పర్యటన చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తనిఖీ చేసి అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చడానికి కృషి చేస్తా అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. బాలికల విద్య ప్రోత్సాహానికి చర్యలుచేపట్టామన్నారు.

- అందోల్, (సిరి న్యూస్)



# పోరుకు పల్లెలు సిద్ధం!

**పోటీకి ఆశావహుల యుద్ధం**

- ఎన్నికల రంగస్థలంలో రాజకీయ ఎత్తుగడలు
- రిజర్వేషన్లపై అందరి చూపు
- వచ్చే నెలలో నోటిఫికేషన్ జారీ ?
- పోలింగ్ బూత్ నుంచి నోడల్ ఆఫీసర్ల వరకు నియామకం
- బ్యాలెట్ పత్రాలు, బాక్సులు రెడీ
- ఓటర్లకు మొదలైన తాయిలాలు
- పార్టీల మద్దతుకు పోటాపోటీ

స్థానిక ఎన్నికల పోరుకు పల్లెలు సై అంటున్నాయి.. ఎన్నికల యుద్ధంలో నువ్వా, నేనా తేల్చుకునేందుకు ఆశావహులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. నోటిఫికేషన్ ఎప్పుడొచ్చినా ఏర్పాట్లు పూర్తి చేశామని అధికారగణం చెబుతోంది. ఇప్పటికే బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్, పోలింగ్ బూత్‌ల నుంచి మొదలు నోడల్ ఆఫీసర్ల వరకు ఏర్పాట్లు చేసుకున్నారు. మొత్తానికి ఎన్నికల రంగస్థలంలో ఉమ్మడి మెదక్ జిల్లాలోని పల్లెలు సిద్ధమవుతున్నాయి. మరోవైపు పోటీకి సిద్ధపడుతున్న ఆశావహులు ఓటర్లను ఆకట్టుకునేందుకు ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టారు. ఇప్పటినుంచే తాయిలాలు ఎరవేస్తూ తమవైపుకు తిప్పుకుంటున్నారు. గ్రామాల్లో జరిగే చిన్నచిన్న ఫంక్షన్లకు హాజరవుతూ దగ్గరుండి పనులు చక్కబెడుతున్నారు. గ్రామాల్లో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు హాజరై తోచినంత సాయం చేస్తున్నారు. యువతను ఆకర్షించేందుకు స్పోర్ట్స్ కిట్స్ సరఫరా చేస్తూ ట్రోఫీలు నిర్వహిస్తున్నారు. పార్టీలకనుగుణంగా మద్దతు ఇవ్వాలని ముఖ్య నేతల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

2

# ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించుకుందాం

- జమిలి అమలైతే ప్రాంతీయ పార్టీలకు ముప్పు
- కార్మిక వేతిరేక చట్టాలు రావద్దంటే యూనిటీగా ఉండాలి
- పోరాటాలకు సిద్ధం కావాలి
- సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

3




# తిరుమల వెళ్ళి వస్తుండగా రోడ్డు ప్రమాదం

- ప్రైవేటు బస్సు, కారు ఢీకొని పటాన్ చెరుకు చెందిన దంపతులు మృతి..
- ఇద్దరికి స్వల్ప గాయాలు.. మరొకరి పరిస్థితి విషమం..
- గాయపడిన వారికి తిరుపతి ఆస్పత్రిలో చికిత్స
- రైల్వే కోడూరు దగ్గర ఘటన..

3





# పోరుకు పల్లెలు సిద్ధం !

- పోటీకి ఆశావహుల యుద్ధం
- ఎన్నికల రంగస్థలంలో రాజకీయ ఎత్తుగడలు
- రిజర్వేషన్లపై అందరి చూపు
- వచ్చే నెలలో నోటిఫికేషన్ జారీ ?
- పోలింగ్ బూత్ నుంచి నోడల్ ఆఫీసర్ల వరకు నియామకం
- బ్యాలెట్ పత్రాలు, బాక్సులు రెడీ
- ఓటర్లకు మొదలైన తాయిలాలు
- పార్టీల మద్దతుకు పోటాపోటీ

**(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) :** ఉమ్మడి మెదక్ జిల్లాలో పంచాయతీ పోరుకు అధికార యంత్రాంగం అంతా సిద్ధం చేసింది. ప్రస్తుతం సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలో పల్లె పోరు సందడి కనిపిస్తోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు జిల్లాకు 12 మంది చొప్పున మూడు జిల్లాలకు 36 మంది నోడల్ అధికారుల నియామకాలు పూర్తయ్యాయి. ఫిబ్రవరి రెండో వారంలోగా రిజర్వేషన్లపై ప్రకటన వెలువడుతుందన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో నోటిఫికేషన్ ఎప్పుడొచ్చినా ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామంటూ ఆశావహులు ఓటర్లను ఆకర్షించే పనిలో బిజీగా ఉన్నారు. ఇప్పటి నుంచే అక్కడక్కడ తాయిలాలు పంపిణీ చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,648 గ్రామ పంచాయతీలు, 14,340 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం ఓటర్లు 22,78,129 మంది ఉన్నారు. ఇందులో పురుషులు 11,50,987 మంది, మహిళలు 12,15,813 మంది ఉన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరుగనుండగా మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణను పూర్తి చేయనున్నారు.

## సంగారెడ్డి జిల్లాలో..

**సంగారెడ్డి జిల్లాలో 4 రెవెన్యూ డివిజన్లు, 26 మండలాల పరిధిలో మొత్తం 658 గ్రామ పంచాయతీలు, 5,718 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 8,51,420 మంది ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 4,23,62 మంది, మహిళ ఓటర్లు 4,27,739 మంది, ఇతరులు 52 మంది ఓటర్లు ఉన్నారు. వీరందరికీ మొత్తం 5,732 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఇదిలా ఉంటే రిజర్వేషన్ల ప్రక్రియ, నోటిఫికేషన్ విడుదల కాకముందే కొందరు ఆశావాహులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.**

## మెదక్ జిల్లాలో..

మెదక్ జిల్లాలోని 21 మండలాల పరిధిలో మొత్తం 493 గ్రామ పంచాయతీలు ఉండగా, వాటి పరిధిలో 4,232 వార్డులు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 5,19,009 మంది ఉండగా వారిలో పురుషులు 2,49,925 మంది, మహిళలు 2,89,074 మంది, ట్రాన్స్ జెండర్లు 9 మంది ఉన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం జిల్లా వ్యాప్తంగా 4,210 పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరుగనుండగా మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణకుగాను 2,430 బ్యాలెట్ బాక్సులను అందుబాటులో ఉంచారు. బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ ప్రక్రియ మొదలు పెట్టారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జీపీ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు వీలుగా 12 మంది జిల్లా అధికారులను నోడల్ అధికారులుగా నియమించారు.

## సిద్ది పేట జిల్లాలో..

జిల్లాలోని 507 గ్రామ పంచాయతీల్లోని 4390 వార్డుల్లో ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలోని 26 మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీల్లోని వార్డుల వారీగా ఓటర్ల లిస్టును విడుదల చేశారు. మల్లన్న సాగర్ రిజర్వాయర్ నిర్మాణంతో ముంపునకు గురైన 8, సిద్దిపేట రూరల్ మండలంలోని 15 గ్రామాలకు చెందిన ఓటరు జాబితాలను ఇప్పటికీ విడుదల చేయలేదు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాలను గజ్వేల్ మున్సిపాలిటీలో విలీనం చేయడం కోసం ఓటరు జాబితాలను నిలిపి వేయగా, సిద్దిపేట రూరల్ మండల గ్రామ పంచాయతీల ఓట్లు జాబితాల వెల్లడిలో సాంకేతిక సమస్య ఏర్పడడంతో పెండింగ్ లో పెట్టారు. సిద్దిపేట రూరల్ మండలం బదులుగా నారాయణరావుపేట పేరును ఆన్ లైన్ లో చూపిస్తుండడంతో 15 గ్రామ పంచాయతీల జాబితా కనిపించడంలేదు. సిద్దిపేట జిల్లాలో ప్రస్తుతం 9.77 లక్షల ఓటర్లుండగా వీరిలో 4.78 లక్షల మంది పురుషులు, 4.99 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు.







## పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

- మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్

**పెద్ద శంకరంపేట, సిరి న్యూస్:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాలలో భారతీయ జనతా పార్టీని పటిష్టత కోసం నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు.సోమవారం హైదరాబాద్ లోనీ ఆయన నివాసంలో పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్, నారాయణఖేడ్ నియోజకవర్గ బిజెపి నాయకులు పత్రి రామకృష్ణ, సంజీవరెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ వారితో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బూత్ స్థాయి వరకు భారతీయ జనతా పార్టీని పటిష్ట పరచాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాలలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక స్థానాలను గెలుపొందే లా కృషి చేయాల న్నారు. భారతదేశ అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలలో ప్రజలందరికీ వివరించాలని పిలుపునిచ్చారు.

### తిరుమల వెళ్ళి వస్తుండగా

## రోడ్డు ప్రమాదం

- ప్రైవేటు బస్సు, కారు ఢీకొని పటాన్ చెరుకు చెందిన దంపతులు మృతి..
- రైల్వే కోడూరు దగ్గర ఘటన..



**పటాన్‌చెరు, జనవరి 20 సిరి న్యూస్:** దైవ దర్శనానికి తిరుమలకు కుటుంబంతో కలిసి వెళ్ళి తిరిగి వస్తుండగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పటాన్ చెరు వాసులు మృతి చెందారు.కడప జిల్లా రైల్వే కోడూరు దగ్గర ఉదయం ట్రావెల్ బస్, కారు ఢీకొన్న ఘటనలో పటాన్ చెరు కు చెందిన దంపతులు స్పాట్ లోనే మృత్యువాత పడ్డారు.స్థానిక సమాచారం మేరకు పటాన్ చెరు నియోజకవర్గ ఉత్తర భారతీయుల సంఘం అధ్యక్షుడు సందీప్ షా(39) తన భార్య అంజలి దేవీ(33) తో పాటు ముగ్గురు పిల్లలతో మూడు రోజుల కింద దైవ దర్శనానికి తిరుమల బయలు దేరారు. ఆదివారం తిరుమల దర్శనం అనంతరం సోమవారం ఉదయం కుటుంబంతో కలిసి తిరుగు ప్రయాణమయ్యారు. రేణిగుంటకడప జాతీయ రహదారిలో కుక్కల దొడ్డి వద్దకు రాగానే ప్రైవేట్ బస్, కారు ఢీకొనడంతో సందీప్ షా తో పాటు అతని భార్య అక్కడిక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో మృతుడి పెద్ద కూతురు తీవ్ర గాయాలతో తిరుపతిలో చికిత్స పొందుతోంది. మరో ఇద్దరు పిల్లలు స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డారు.

# ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించుకుందాం

- జమిలి అమలైతే ప్రాంతీయ పార్టీలకు ముప్పు
- కార్మిక వేతిరేక చట్టాలు రావద్దంటే యూనిటీగా ఉండాలి
- పోరాటాలకు సిద్ధం కావాలి
- సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు



**సిద్దిపేట, జనవరి 20 (సిరి న్యూస్) :** కేంద్ర ,రాష్ట్ర విధానాల వలన ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రజాస్వామ్య పరిరక్షణకై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం కేంద్ర కమిటీ పోలిట్ బ్యూరో సభ్యులు బివి ,రాఘవులు అన్నారు. సోమవారం సిద్దిపేటలో సిపిఎం కార్మిక కర్షక భవన్ ను సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒకే ఓటు ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని దీనివలన ప్రాంతీయ పార్టీలకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. భవిష్యత్తులో డబ్బున్న వాళ్ళే సమాజాన్ని సాచించే అవకాశం ఉంటుందని ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి అన్ని వర్గాల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ఒకే ఎన్నిక ఒకే ఓటు విధానంపై పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఎన్నో ఉద్యమాలు త్యాగాల ద్వారా లేబర్ చట్టాలను సాధించుకుంటే వాటన్నింటినీ కుదించి నాలుగు చట్టాలు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఇటువంటి చట్టాలు రాకుండా కార్మికులు కలిసికట్టుగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.నాలుగు లేబర్ కోడ్ చట్టాల అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్య పరిష్కారం కోసం కోర్టుకు వెళ్తామని నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అణాలోచిత నిర్ణయాలతో భవిష్యత్తులో రైతుల పరిస్థితి దయనీయంగా మారే అవకాశం ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలబడాలని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన వ్యవస్థ గాడి తప్పిందని ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులు దెబ్బతిని పోతున్నాయని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలను ప్రైవేటుపరం చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందని దీనిపై ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు.దేశంలో రాష్ట్రంలో అత్యాచారాలు అక్రమాలు పెరిగిపోతున్నాయని దళితులపై అన్యాయం మైనార్టీలపై అక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.బిజెపి పూర్తిగా మతసామరస్యాన్ని చెడగొడుతుందని విమర్శించారు.సిద్దిపేటలో కార్మిక కర్షక భవన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఈ భవనం పేద ప్రజలకు రైతులకు కార్మిక వర్గానికి అన్యాయానికి గురైన వారికి అండగా నిలబడాలని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సమస్య వస్తే కార్మిక కర్షక భవన్ వైపు చూసేలా పోరాటాలు నిర్వహించాలని తెలిపారు.సిద్దిపేటకు విచ్చేసిన బీవీ రాఘవులుకు సిపిఎం పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమ సహాయ కార్యదర్శి పద్మశ్రీ, రాష్ట్ర నాయకులు మల్లికార్జున్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు శోభన్, సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలస్వామి, శశిధర్, రవికుమార్,భాస్కర్, ప్రశాంత్ ,అరవింద్, శిరీష ,నవీన, నక్కల యాదవ రెడ్డి పాల్గొన్నారు.



## బీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

- పాల్గొన్న సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివ శంకర్ రావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం

**శివంపేట్ జనవరి 20 ( సిరి న్యూస్ )** భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కమిటి 2025 నూతన సంవత్సరం క్యాలెండరును హైదరాబాద్ లోని బిఆర్ఎస్ భవన్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అన్ని రంగాల కార్మికులను కె సి ఆర్ ప్రభుత్వం కడుపులో పెట్టుకొని చూసుకుందని అన్నారు.ప్రజల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ఇప్పటి ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు రెండు మూడు నెలలకొకసారి కూడా జీతాలు విడుదల చేయడం లేదన్నారు. ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఉద్యోగుల రెండు నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ ,ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య , కనీస వేతనాల బోర్డు సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ , సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివ శంకర్ రావు, బిఆర్టియు రాష్ట్ర కమిటి క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం , అన్ని జిల్లాల బిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## డ్రగ్ విక్రయిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అరెస్టు

**సంగారెడ్డి, జనవరి 20 సిరి న్యూస్ :** నగరంలో మాదకద్రవ్యాలు విక్రయిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను సంగారెడ్డి ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి రూ.21 లక్షలు విలువైన 120 గ్రాముల ఎండీఎంఏ క్రిస్టల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు అదనపు ఆదాయం కోసమే ఈ డ్రగ్స్ దందా చేస్తున్నట్లు వెల్లడించారు. జమ్మూకశ్మీర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.. హైదరాబాద్‌లోని ఓ సంస్థలో పనిచేస్తున్నాడు. అదనపు ఆదాయం కోసం డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. మందస్తు సమాచారం అందుకున్న సంగారెడ్డి జిల్లా టాస్క్‌ఫోర్స్, స్థానిక ఎక్సైజ్‌పోలీసులు.. పుణె నుంచి హైదరాబాద్‌కు వాహనంలో తీసుకొస్తున్న ఎండీఎంఏ కిస్టల్ డ్రగ్స్‌ను సీజ్ చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు మొదట డ్రగ్స్‌కు బానిసయ్యాడని.. వస్తున్న జీతమంతా వాటికే ఖర్చు అవుతుండడంతో డ్రగ్స్ విక్రయించడం మొదలుపెట్టినట్టు పోలీసులు తెలిపారు. క్రమంగా తోటి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నాడని వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



# అందరివాడు వంచ భూపాల్ రెడ్డి

సిరి ఇంటర్వ్యూ personal touch

**వెల్దుర్తి ఉమ్మడి మండలంలోని మృధుస్వభావి అని పిలవబడే వెల్దుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ వంచ భూపాల్ రెడ్డితో సిరి ప్రతినిధి ముఖాముఖి..**




(కొత్త గంగాధర్)

వెల్దుర్తి, జనవరి 20(సిరి న్యూస్):

**మీ రాజకీయ ప్రస్తావం ఎలా మొదలైంది?**

**భూపాల్ రెడ్డి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి రామాయంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అయిన వాసుదేవరావు గారితో నా రాజకీయ ప్రవేశం ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నేను మా గ్రామమైన ఉప్పులింగాపూర్ గ్రామఉపసర్పంచ్ గా ఎన్నుకోవడం జరిగింది.

**బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మండల పార్టీ అధ్యక్షులుగా మీరు ఎన్నిసార్లు చేశారు?**

**భూపాల్ రెడ్డి:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈరోజు వరకు ఏకగ్రీవంగా ఐదు సార్లు చేయడం జరిగింది. జిల్లా పార్టీ పెద్దలు మరియు మండల నాయకత్వం అందరు కలిసి నా మీద నమ్మకంతో నన్ను ఏకగ్రీవం చేయడం జరిగింది.

**నర్సాపూర్ నియోజకవర్గంలో హట్రిక్ సాధించిన ఘనత బి ఆర్ ఎస్ పార్టీది ఈ సమయంలో మీరు మండల పార్టీ అధ్యక్షులుగా ఉండడం మండలంలో టిఆర్ఎస్ పార్టీ మెజార్టీ కి మీరు చేసిన కృషి ఇటువంటిది?**

**భూపాల్ రెడ్డి:** మూడుసార్లు గెలవడానికి గల కారణాలు మండలంలోని కార్యకర్తలను ఉత్సాహపరచుకుంటూ మరియు నాయకులకు కార్యకర్తలకు మధ్య సమన్వయం ఏర్పరచుకుంటూ గ్రామాల్లో గ్రూపు లేకుండా కార్యకర్తలను ఏకతాటికి తీసుకొచ్చి మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చెప్పుకుంటూ మండల నాయ కత్వంతో పనిచేస్తూ మూడుసార్లు గెలవడం జరిగింది.

**మండలంలో మిమ్మల్ని అజాతశత్రువు అని పిలవడానికి గల కారణాలు? ( అన్ని పార్టీ ల వారు )**

**భూపాల్ రెడ్డి:** మండలంలో అందర్నీ కలుపుకొని పోవడం అంతేకాక ప్రతి కార్యకర్తకు గౌరవం ఇవ్వడం గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా దగ్గరుండి వారి సమస్యను పరిష్కరించడం, ఎవ్వరిని నొప్పించకపోవడం, రాజకీయం అంటే కేవలం ఓట్లప్పుడే అని ఆ తర్వాత మనమందరం కలిసి ఉండడమని నేను అందరితో అనటం వలన నన్ను అజాతశత్రువుగా పిలుస్తారు.

**ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వ పాలన ఆశాజనకంగా ఉందా? అంటే మీ సమాధానం?**

**భూపాల్ రెడ్డి:** అన్ని రంగాల్లో విఫలం రైతులు మరియు కూలీలు మరియు రియల్ ఎస్టేట్ రంగం అంతేకాక ఇస్తామన్న ఆరు గ్యారంటీలలో రుణమాఫీ పూర్తి కాలేదు పెంచుతామన్న పింఛన్లు ఇప్పటికి రాలేదు తులం బంగారం లక్ష రూపాయలు ఇస్తామన్న కళ్యాణ లక్ష్మి జాడలేదు రెండు పంటల రైతు భరోసా ముచ్చట లేదు కనీసం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి వేతనాలు కూడా లేవు. ఇవన్నీ వైఫల్యాలు కావా

**మీరు మండల పార్టీ ప్రెసిడెంట్ గా ఉండి మీ సతీమణి గ్రామ సర్పంచ్ గా ఉండి మీరు గ్రామాలు చేసిన అభివృద్ధి పనులు ఏంటి అంటే ఏమని చెప్తారు?**

**భూపాల్ రెడ్డి:** గత ప్రభుత్వంలో నేను మండల పార్టీ ప్రెసిడెంట్ గా మా సతీమణి గ్రామ సర్పంచ్ గా ఉండి అప్పటి ప్రభుత్వము మరియు అప్పటి ఎమ్మెల్యే గారి సహకారంతో మా గ్రామానికి 50 డబల్ బెడ్ రూమ్ లో ఇండ్లు ఒక సబ్ స్టేషన్ లంబాడి తండాలో సీసీ రోడ్లు గ్రామంలో నలభై లక్షల రూపాయల సిసి రోడ్లు మా గ్రామం నుంచి ఎదుల పల్లి తండా వరకు సిసి రోడ్డు రెండు పెద్ద వాటర్ ట్యాంకులు అలాగే మిషన్ కాకతీయ తో చెరువులో పూడికతీత సుమారు 20 కోట్ల వరకు గ్రామ అభివృద్ధికి తోడ్పడినాము దీనికి పూర్తి సహకారం అందించిన మండల నాయకత్వం మరియు ఎమ్మెల్యే గారు.

**గత బిఆర్ఎస్ పాలనలో మండలంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి చెప్పమంటే మీరు ఏమి చెపుతారు?**

**భూపాల్ రెడ్డి:** గత బిఆర్ఎస్ పాల నాలో వెల్దుర్తి మండలం లో ఎన్నో అభివృద్ధి పనులు జరిగినవి అని చెప్పవచ్చు అవి తూప్రాన్ నుంచి నర్సాపూర్ వరకు డబల్ రోడ్డు అల్దీ వాగు పైన చెక్ డ్యామ్ లు వెల్దుర్తి లో ఇరుక్కుగా ఉన్న రోడ్డును డివైడ్ చేయడం తండాలో సీసీ రోడ్లు నూతన గ్రామ ప ంచాయ తీలు నూతన సబ్ స్టేషన్లు ఎన్నో కమిటీ హాలు ఇలా ఎన్నో చెప్పవచ్చు.

**మీ పదవి మీకు సంతృప్తిని ఇచ్చిందా?**

**భూపాల్ రెడ్డి:** మ ండ లంలోని మండల నా యకుల అందరు సహకారంతో ఐదు సార్లు ఏకగ్రీవంగా పార్టీ ప్రెసిడెంట్ అయినందుకు అంతేకాక గ్రామంలోని గ్రామస్తులు అందరు సహకారంతో గ్రామ సర్పంచ్ గా ఎన్నిక అయినందుకు గత ప్రభుత్వ సహకారంతో గ్రామానికి డబుల్ బెడ్ రూమ్లో చెక్ డ్యామ్లు సబ్స్టేషన్ సిసి రోడ్లు తెచ్చినందుకు నావల్ల గ్రామ అభివృద్ధికి తోడ్పాటు ఇచ్చిన ఈ పదవి నాకు ఎంతో సంతృప్తి ఇచ్చింది.

**మీరు పోటీలో ఉంటే మండల, గ్రామ ప్రజలు ఎందుకు ఎన్నుకోవాలి?**

**భూపాల్ రెడ్డి:** రాజకీయాలకతీతంగా మండల మరియు గ్రామ ప్రజలతో మమైకంగా ఉంటాను కాబట్టి మరియు మా గ్రామ ప్రజలకు ఎల్లవేళలా మరియు వారి కష్టసుఖాలకు అండగా ఉంటాను కాబట్టి ఎన్నికల్లో నిలబడమని ఆదేశిస్తే పోటీలో ఉంటా గ్రామ ప్రజల మరియు మండల ప్రజానం కల్పంతో గెలుపొందాలని ఆశిస్తున్నాను.

# అమలుకు నోచుకోని గృహజ్యోతి




- దరఖాస్తు చేసుకున్నా వర్తించని పథకం
- స్పష్టత ఇవ్వలేకపోతున్న విద్యుత్ శాఖ అధికారులు

**రామాయంపేట, జనవరి 20 (సిరి న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ చాలా వరకు లబ్ధిదారులకు అందడం లేదు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గృహ జ్యోతి పథకంలో భాగంగా అర్హులకు 200 యూనిట్లు ఫ్రీ విద్యుత్ ప్రకటించిన విషయం తెలిసింది. అయితే చాలా వరకు రామాయంపేట ఉమ్మడి మండలంలో అర్హులైన వారికి ఇప్పటికీ ఈ పథకం వర్తించకపోవడం గమనార్హం. తాము అన్ని విధాలుగా అర్హులు అయినప్పటికీ ఈ పథకం వర్తించకపోవడం పట్ల లబ్ధిదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో విద్యుత్ శాఖ అధికారులతో పాటు మండల పరిషత్, మున్సిపల్ అధికారులను అడిగితే సరైన స్పష్టత ఇవ్వలేకపోతున్నారు. ప్రభుత్వం నుండి స్పష్టమైన వైఖరి వస్తే తాము అమలు చేస్తామని నిమ్మకు నీరు ఎత్తినట్లు తూతూ మంత్రంగా సమాధానాలు చెప్పి దాటవేయడం జరుగుతుంది. అయితే చాలావరకు గ్రామాల్లో ఇరుగుపొరుగు వారికి గృహ జ్యోతి పథకం వర్తించి తమకు వర్తించకపోవడం పట్ల మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బంగ్లాలో ఉన్న వారికి ఈ పథకం వర్తించి పూరి గుడిసెలు లేదా రేకుల షెడ్డులో ఉన్నవారికి ఈ పథకం వర్తించకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో పథకం వర్తించకపోవడం వల్ల విద్యుత్ అధికారులు ముక్కు పిండి మరి బిల్లులు వసూలు చేయడం జరుగుతుంది. ప్రభుత్వం చెప్పింది ఒకటి చేసేది మరొకటి అనే విధంగా అంగు ఆర్భాటాలు తప్ప అర్హులైన వారికి పథకం వర్తింపజేసే విధంగా ఇప్పటివరకు చర్యలు తీసుకోవడం లేదని అర్హుల నుండి బలంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే మరోసారి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు జనవరి నెలలో అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పిన విషయం తెలిసింది. ఇందులోనే గురజాతి కూడా తక్షణమే అమలు చేస్తే తమకు ఎంతో మేలు జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# కార్మికులకు అండగా బీజేపీ



**రామయంపేట, జనవరి 20 (సిరి న్యూస్):** రామాయంపేట మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుల సమస్యల పై చేపట్టిన నిరసన లో స్థానిక బిజెపి నాయకులు సోమవారం పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయంపేట మున్సిపాలిటీ ఏర్పడిన 2018 తర్వాత కేవలం ఒకే సారి మాత్రమే పారిశుధ్య పనులకు ఉపయోగించే వస్తువులు ఇచ్చారని తెలిపారు.కార్మికుల న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి 3 నెలలకు ఒకసారి పనుల కోసం వినియోగించే గ్లౌస్ లు, మాస్క్ లు, శానిటరీ, డ్రెస్ లు , బూట్లు అందించాల అన్నారు.పెండింగులో ఉన్న ఏడు నెలల పీఎఫ్ 4 వేల రూపాయలు వెంటనే అందించాలని,ప్రతి నెల సరైన సమయానికి జీతాలు చెల్లించాల పేర్కొన్నారు.2 రోజులు సెలవు రోజులు గా ఇవ్వాలని ప్రతి 3 నెలల కోసారి హెల్త్ చెకప్ క్యాంప్ కార్మికుల కోసం ఏర్పాటు చేయాల డిమాండ్ చేశారు.పారిశుధ్య కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం పై భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జె. శంకర్ గౌడ్, దమ్మయ్య గారి భాను చందర్, ఆర్. వినయ్ కుమార్ నాయకులు ఉన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ జుబేర్ అహ్మద్



**మెదక్, జనవరి 20 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ జుబేర్ అహ్మద్ సోమ వారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ ను హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూమెదక్ జిల్లాలో పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలలో అఖండ విజయం సాధించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు.పార్టీ విజయానికి కార్యకర్తలు అహర్నిశలు కృషిచేసి జిల్లా పరిషత్, మున్సిపల్ చైర్మన్ ల స్థానాలను కైవసం చేసుకుని బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలని కేటీఆర్ తెలిపారని జుబేర్ అహ్మద్ అన్నారు.

# మరణించినా మరిచిపోని స్నేహం

క్రికెట్లో గెలుపొందిన డబ్బులతో స్నేహితుల పేరిట విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



**రామయంపేట, జనవరి 20 (సిరి న్యూస్):** స్నేహమంటేకేవలంబిందువినోదాలకేకాకుండా తాము చేసిన స్నేహం ఎల్లప్పుడూ గుర్తుండాలని యువకులు గుర్తు చేసుకున్నారు. మరణించిన వారి స్నేహితులను మర్చిపోకుండా ఉండడానికి వారి పేరిట విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసి తమ స్నేహాన్ని చాటుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే ... రామయంపేట మండలం దామరచెరువు గ్రామానికి చెందిన యువకులు ఇటీవలే గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగిన క్రికెట్ పోటీల్లో తమ స్నేహితులు మరణించిన దండు బాబు, కుస్తీ స్వామి పేరిట బిఎస్ టీమ్‌గా ఏర్పడి క్రికెట్లో పాల్గొనడం జరిగింది. ఈ పోటీల్లో రన్నర్ గా నిలవడంతో నిర్వాహకులు ఆ టీంకు 5000 రూపాయలు బహుమతిఅందజేయడంజరిగింది.అయితేఆ డబ్బులను వృధా చేయకుండా టీం సభ్యులు. గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు, అంగన్వాడి, తండాలోని అంగన్వాడి పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు తమ స్నేహితుల పేరుట జ్ఞాపకం అందజేయడం జరిగింది.

అంతేకాకుండా గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో విద్యుత్కు సంబంధించిన అవసరాలను తాము బరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. యువకులు చేసిన పనికి గ్రామస్తులతో పాటు, వారి తల్లిదండ్రులు ఎంతోఅభినందించడంజరిగింది.

# లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా జరగాలి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్



**చేగుంట , జనవరి 20 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇంది రమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా జర గాలని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రీయంగా ఇందిర మ్మండ్ల తప్పిదారులను గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రజల్లో నెలకొన్న అపోహలు అనుమానాలను గ్రామసభల ద్వారా నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. పక్షపాతాలు లేకుండా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, కాషాబోయిన మహేష్, మండల యూత్ అధ్యక్షులు మెహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు అల్పాహారం

## ముందుకొచ్చిన మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ తన్నీర్ రమేష్



**వెల్దుర్తి, జనవరి 20 సిరి న్యూస్ :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ ఉన్నత పాఠశాలలో ఉదయం ప్రత్యేక తరగతుల కొరకై 140 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరవుతున్నారు. ఈ సంవత్సరం ప్రత్యేక తరగతులు మొదలైనప్పటినుండి పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అ ల్పాహారం అందజేయడం లేదు. ఈవిషయం విద్యార్థుల ద్వారా తెలుసు కున్న వెల్దుర్తి మండల కేంద్రం బి ఆర్ఎస్ మండల పార్టీ నాయకుడు మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ తన్నీర్ రమేష్ ముందుకొచ్చి రోజు జరిగే పదవ తరగతి ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థు లకు అల్పాహారం అందజేస్తానని ఈ విషయమై మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్వోడి సాంబయ్య కు తెలియజేశారు. రోజు ఉదయాన్నే 8నుం డి 10వ తరగతి విద్యార్థుల విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారని వాళ్లకు అల్పాహారం అందజేయలేకపోతున్నామని ఈ విషయం తెలుసుకున్న మండల కేంద్రానికి చెందిన తన్నీర్ రమేష్ ఈరోజు నుండి ప్రతిరోజు పదో తర గతి విద్యార్థిని విద్యార్థులకు అల్పారాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన రమేష్ కు జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్వోడి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు ఐడీ కార్డులు పంపిణీ



**వెల్దుర్తి, జనవరి 20 (సిరి న్యూస్):** వెల్దుర్తి మండలంలోని మన్నే వారు జలల్పూర్ గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ రంగీలతా కృష్ణ దంపతులు విద్యార్థులకు స్కూల్‌కు సంబంధించిన ఐడి కార్డులు, టై బెల్టులు అందజేశారు. విద్యార్థులకు ఇంకా ఏదైనా అవసరం ఉన్న వారి దృష్టికి తీసుకువస్తే ఎటువంటి సాయం అయినా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని మాజీ సర్పంచ్ దంపతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల ఎంఈఓ అరికల యాదగిరి కుక్కునూరు హెచ్వోడి సీతారాం మరియు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైద్య, విద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట





- నాణ్యమైన వైద్యం అందించాలి
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**పెద్ద శంకరంపేట, జనవరి 20 (సిరి న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని బుజరాన్ పల్లిలో సీసీ రోడ్డులకు శంకుస్థాపన, పెద్ద శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన అంబులెన్స్ ను, ప్రారంభించడం తోపాటు ఉత్తులూరులో పాఠశాల అభివృద్ధి పనులను ప్రారంభించారు. పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డులను తనిఖీ చేసిన అనంతరం రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు సిబ్బంది కి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం విద్య వైద్య రంగాలకు ప్రాధాన్యత నిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ఆధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం మౌలిక వసతి సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. అన్ని రంగాల సంక్షేమమే ధ్యేయంగా కాం గ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ గ్రేసీ బాయ్, ఎంపీడీవోరఫిక్ ఉన్నిసా, మండల విద్యాధికారి వెంకటేశం, పేట మాజీ సర్పంచ్ అలు గుల సత్యనారాయణ, మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అవుసుల భవాని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు, నాయకులు నారా గౌడ్, దాచ సంగ మేశ్వర్, గంగారెడ్డి, హరికిషన్, కుంట్ల రాములు, విట్టల్, అనంతరావు, అంజిరెడ్డి, భాను గౌడ్, ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సందీప్ షా మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి

- నాకు తీరని లోటు
- కుటుంబానికి అండగా ఉంటాం..
- ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్‌చెరు, జనవరి 20( సిరి న్యూస్):** పటాన్‌చెరు పట్టణానికి చెందిన ఉత్తరభారతీయుల సంక్షేమ సంఘం నాయకుడు, జిఎంఆర్ యువసేన సభ్యుడు సందీప్ షా దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భార్య, పిల్లలతో కలిసి దేవాలయాలను సందర్శిస్తూ తిరుగు ప్రయాణంలో రైల్వే కోడూరు వద్ద జరిగిన ప్రమాదంలో సందీప్ షా అతని భార్య అంజలీదేవి మృతి చెందడం తనను తీవ్రంగా కలిచి వేసిందన్నారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే.. తన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డిని సంఘటన స్థలానికి పంపించడం జరిగిందని తెలిపారు. ప్రమాదంలో షా పెద్ద కూతురు తీవ్రంగా గాయపడి తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని తెలిపారు. చిన్న కూతురు, కుమారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డారని పేర్కొన్నారు. గత 25 సంవత్సరాలుగా తన కుటుంబంలో ఒక సభ్యుడిగా మెలుగుతూ.. అనునిత్యం ఉత్తర భారతీయుల సంక్షేమం కోసం తపనపడేవాడని ఆవేదన వ్యక్తం చేశారు. షా మరణం వ్యక్తిగతంగా తనకు తీరని లోటని భావోద్వేగానికి గురయ్యారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ తమ కుటుంబం అండగా నిలుస్తుందని తెలిపారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# డాక్టర్ వెంకటస్వామి మృతి



**చేగుంట, జనవరి 20 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా కొర్విపల్లి గ్రామానికి చెందిన రిటైర్ వెటర్నరీ డాక్టర్ వెంకట స్వామి గుండె పోటుతో కనుమూశారు. అతను తూప్రాన్, చేగుంట, చిన్నశంకరంపేట్, వెల్దుర్తి, మెదక్ మండలలో వెటర్నరీ డాక్టర్ గా విధులు నిర్వహించి ఎంతో మంది మన్ననలు పొందినారు. అతను అంటే మండలలోని ఆయా గ్రామాలలో ప్రజలకు ఎంతో అభిమానం అని, జంతువులకు సేవలందిచారని అతని మరణం జీర్ణించు కోలేనిది అని అతని జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మా మదిలో ఉంటాయని మండల ప్రజలు తెలిపారు. అతని ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. వారి కుమారుడు సీనియర్ అసిస్టెంట్ గా శ్రీనివాస్ చేగుంట మండలంలో విధులు నిర్వహిస్తున్నారు.

# సిరి ధాన్యాలతో ఆరోగ్యం

## మాజీ సర్పంచ్ సిద్దన పటేల్



**ఝరాసంగం, జనవరి 20 (సిరి న్యూస్):** పాత పంటలైన సజ్జలు రాగులు సామలు తైదలు వంటి సిరి ధాన్యాలను ఆహారంగా తీసుకుంటే ఎంతో ప్రయోజనమని పొట్ పల్లి మాజీ సర్పంచ్ సిద్ధన పటేల్ అన్నారు సోమవారం మండల పరిధిలోని పొట్ పల్లి గ్రామంలో డిడిఎస్ ఆధ్వర్యంలో ఎడ్ల బండ్లపై పాత పంటల ఊరేగింపును చేపట్టారు మొదట గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాత పంటల వల్ల కలిగే ప్రయోజనాల గురించి డిడిఎస్ మహిళలు సంఘాల సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పంటలలో ఎన్నో పోషకాలు దాగి ఉన్నాయన్నారు. ప్రస్తుతం పట్టణలలో చాలామంది ప్రజలు పాత పంటల ఆహారం పైనే ఆసక్తి చూపిస్తున్నారన్నారు. వీటిని ఆహారంగా తీసుకుంటే రోగాలు దరిచేరమన్నారు.

ఈ కార్యక్రమంలో కెవికె ఉద్యాన వన శాస్త్రవేత్త శైలజ, జిడిఎస్ మహిళా సంఘాల సభ్యులు నర్సమ్మ, చుక్కమ్మ, విజయలక్ష్మి, చిన్న నరసమ్మ గ్రామస్తులు, మొగులమ్మ, సంపత్ కుమార్, నర్సింలు, ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లన్న స్వామి కళ్యాణం

## మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**జిన్నారం, జనవరి 20 (సిరి న్యూస్):** జిన్నారం మండలం రాళ్ల కత్వ గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మల్లన్న స్వామి కళ్యాణం, జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడు కున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయ కులు శ్రీకాంత్ రెడ్డి, దశరథ రెడ్డి, వెంకట రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్లిన భక్తులు



**ఝరాసంగం జనవరి 20(సిరి న్యూస్):** కర్నూలు జిల్లా శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు సోమవారం మండల పరిధిలోని ఝరాసంగం నుంచి గ్రామస్తులు పాదయాత్రగా వెళ్లారు. మొదట శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాదయాత్రగా వెళ్లి భక్తులు ధనశ్రీ ఆశ్రమ పీఠాధిపతి వీరేశ్వరశివాచారే స్వామీజీ ఆశీస్సులు తీసుకొని బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, మాజీ సర్పంచ్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

**శివంపేట్ జనవరి 20 (సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని దంతాన్ పల్లి గ్రామానికి చెందిన పెద్దబోయిన చిన్న బాలయ్య గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి రూ.5000 ఆర్థిక సాయం వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్ల మధు, గజేంద్రుల నర్సింలు, గొల్ల నాగేందర్, గడ్డం నరేష్, గొల్ల యాదగిరి, గొల్ల రాములు, గొల్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# పాదయాత్ర కరపత్రాలను విడుదల



**నారాయణఖేడ్ జనవరి 20 (సిరి న్యూస్):** మహారాష్ట్రలోని పండరిపూర్ క్షేత్రానికి చేపట్టే పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను అంతర్గాం ఆశ్రమ పీఠాధిపతి కరణ్ గజేంద్రభారతి మహారాజ్ సోమవారం విడుదల చేశారు. ఈ నెల 24న "ఖేడ్" రామమందిరం నుంచి పాదయాత్ర మొదలవుతుందని కరణ్ గజేంద్ర భారతి మహరాజ్ తెలిపారు. ఈ మేరకు 20మందితో కూడిన భక్తుల సేవా కమిటీని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వడ్ల సుభాష్, సాయిరెడ్డి, జ్ఞాన్ రేడ్డి పటేల్, శాంతం నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన భూములు కబ్జా చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



- గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్

**సంగారెడ్డి, జనవరి 20 (సిరి న్యూస్) :** గిరిజన భూములు కబ్జా చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ అన్నారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం వెలిమల తండాకు అనుకుని రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామ గుడి తండా శివారులోని 80 ఎకరాల భూములు బీలాదాకాల భూముల సర్వే నంబర్ 633, 634, 635, 636, 637, 638, 639, 640, 641, 642; 643; 644లలో గిరిజనులు గత కొన్ని సంవత్సరాల నుండి కబ్జాలో ఉండి వ్యవసాయం తాగు చేస్తూ జీవనం గడుపుతున్నారు కొంతమంది గిరిజనులకు ప్రభుత్వం 1997లో ఫైనల్ పట్టా సర్టిఫికెట్లు జారీ చేసింది కొంత వారికి వారసత్వంగా వచ్చిన పట్టా భూములు , పీటి భూములను సాగు చేస్తూ వారి తాత ముత్తాతల నుండి శిస్తు పనులను కడుతూ భూమిని సాగు చేస్తూ జీవనం గడుపుతున్నరు.అట్టి భూములను అన్యాయంగా ఆక్రమంగా విక్రమ్ కుమార్ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి తమ పేరు మీద మార్చుకొని అపర్ణ,గ్రీన్ మార్క్,రియల్ ఎస్టేట్ కంపెనీలకు అమ్ముకొని, గిరిజనులకు ఇబ్బంది పెట్టి భూముల జోలికొస్తే అన్యాయంగా ఆక్రమంగా రౌడీ షీటర్, 307కేసులు నమోదు చేయించి గిరిజనులకు ఇబ్బందులు గురి చేస్తున్న అపర్ణ గ్రీన్ మార్క్ రియల్ ఎస్టేట్ కంపెనీల భూ ఆక్రమణలు అరాచకాల పై విచారణ చేపట్టి గిరిజనులకు ఇబ్బందుల గురి చేస్తున్న అపర్ణ,గ్రీన్ మార్క్, అరబిందో ఫార్మా యజమాన్యంపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు సంఘం ఆధ్వర్యంలో వెలిమల తండాకు సందర్శించి గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని అక్కడినుండి శంకర్ పల్లి మండలం కొండగల్ గ్రామ గుడితాండలో గత 20రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొని వారికి మద్దతు గా మాట్లాడారు. ఇదే సర్వే నంబర్ లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యుల భూములపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని, గిరిజనుల భూముల జోలికొస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని, రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ప్రకాష్ నాయక్,దినేష్ నాయక్, చందర్ నాయక్ రవి నాయక్,రాకేష్ లు పాల్గొన్నారు

## రైతు భరోసా సర్వే పై ఆర్డీవో సమావేశం



**రామాయంపేట, జనవరి 20(సిరి న్యూస్):** మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా సర్వే కార్యక్రమంలో భాగంగా రామాయంపేట మండలంలో రెవేన్యూ అధికారులు వ్యవసాయ అధికారులు సర్వే నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం రోజు ఏర్పాటు చేసిన ముగింపు సమావేశానికి మెదక్ ఆర్డిఓ రమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండ లంలో రైతు భరోసా సర్వేలో సాగుకు యోగ్యమైన భూములు మరియు సాగుకు యోగ్యం కాని భూము లపై చేసిన సర్వే సమగ్ర నివేదికలను ఆమె క్షుణంగా పరిశీలించారు. అనంతరం మండల రెవెన్యూ అధికారు లు మరియు వ్యవసాయ అధికారులతో ఆమె చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రజనీకుమారి, మండల ఆర్ఐ. గౌసోద్దీన్, గోపి,మండల సిబ్బంది పాల్గొన్నారు

## నేటి నుండి గ్రామసభలు ప్రారంభం

**రామాయంపేట, జనవరి 20 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ 12 వార్డులలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలు ఈనెల 21 నుండి 23 వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాల పై ఎంపిక ప్రక్రియలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు.ఈ గ్రామ సభలకు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించి విజయవంతం చేయాల ని అయన సూచించారు

## భారత్ సంవిధాన్ గౌరవ్ దివస్‌ను వారం రోజులు నిర్వహించాలి

### ఎంపీ రఘునందన్‌రావు



**సంగారెడ్డి, జనవరి 20 (సిరి న్యూస్):** సంగారెడ్డి బిజెపి జిల్లా కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మెదక్ కరీంనగర్ నిజాంబాద్ అదిలాబాద్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి అంజి రెడ్డి, మరియు బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ డాక్టర్ అంబేద్కర్ ని అవమానించడం జరిగిందని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్పు డు డాక్టర్ అంబేద్కర్ ని ఎన్నికల్లో ఓడించారాని, ప్రధాని మోడీ ప్రభుత్వం పంచతీర్థలను అభి వృద్ధిని చేసిందని, రాహుల్ గాంధీ తెల్ల టీషర్టు వేసుకొని నిరసన వ్యక్తం చేయడం హాస్యాస్ప దమని, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని అంజి రెడ్డిని ప్రకటించడం జరిగిందని తెలిపారు.అనంతరం జిల్లా కార్యాలయంలో శాంత కు మార్ జిల్లా ఎన్నికల అధికారి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఆరు మోసాలు పైన , భారత్ సంవిధాన్ గౌరవ్ దివాస్ కార్యక్రమాన్ని వారం రోజులు నిర్వహించాలని కార్యకర్తలకు సూచిం చడం జరిగింది. మందుల నాగరాజ్, కసినివాసు ఆదిలి రవీందర్, ద్వారకా రవి, కొవ్వూరి సంగమేష్ జగన్ ,డాక్టర్ రాజు గౌడ్, ప్రతాప్ రెడ్డి దోమల విజయకుమార్ పాల్గొన్నారు

## నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఉపాధ్యాయులు



**రామయంపేట, జనవరి 20(సిరి న్యూస్):** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో సోమవారం రోజు రంగారెడ్డి జిల్లా మహేశ్వరి మండలం తుక్కుగూడలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై డిసెంబర్ 23న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి రాములు పై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. అందుకు నిరసనగా టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో రామాయంపేట ప్రభుత్వ బాలుర పాఠశాల ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిని తక్షణమే ప్రభుత్వం శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.నాగమణి, రమేష్ ఉపాధ్యాయులు ఆశయ్య, ప్రసాద్, గోపాల్, రమేష్, హేమలత వేదశ్రీ తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుకు కృషిచేయాలి



**జోగిపేట, జనవరి 20(సిరి న్యూస్):** జోగిపేటలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రొయ్యల సత్యం మాట్లాడుతూ.. రాబోయే సర్పంచి ఎల క్షన్లో బీఆర్ఎస్ బలోపేతం చేయాలఅన్నారు.ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త ముందుండి బీఆర్ఎస్ జెండా ఎగరాలని సత్యం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఆరు గ్యారంటీలు ఇప్పటివరకు ఇవ్వలేదని మండిపడ్డారు రాబోయే సర్పంచి ఎలక్షన్లో టిఆర్ఎస్ జెండా ఎగరవేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ శ్రీధర్, మాజీ ఎంపీపీ రామ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగభూషణం, చాపల వెంకటేశం, మహేష్ యాదవ్, శంకర్, నాగరాజ్, రొయ్యల శేఖర్, ఆది అశోక్, పెంట గోపాల్, వెంకటరమణ, రఫీ, ఇమ్రాన్, బాంధవ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## గడ్డమీది జంగన్న గౌడ్‌కు ఇన్స్పైర్ రాయల్ ప్రతిభా పురస్కారం




**సంగారెడ్డి, జనవరి 20 (సిరి న్యూస్):** పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని పురస్కరించుకొని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎద్దు మైలారం గ్రామం కంది మండలం సంగారెడ్డి జిల్లా జంగన్న గౌడ్ గారికి ఇన్స్పైర్ రాయల్ ప్రతిభా అవార్డు 2024 పురస్కారం అందించడం జరిగింది. మైసూర్ లోని కింగ్స్ కోర్ట్ లో 12/01/2025 రోజున నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రపంచ శాంతి దూత అమెరికన్ యూనివర్సిటీ ఛాన్సెలర్ ప్రొఫెసర్ డా. మధు క్రిషన్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రపంచ శాంతి, సౌభ్రాతుత్వం కోసం పాటుపడాలని మానవసేవయే మాధవసేవ అని మనుషుల్లో దేవుని చూడాలని పిలుపునిచ్చారు. రాజకీయనేతగా, సామాజిక వేత్తగా బలహీన వర్గాలకు చేస్తున్నా సేవల్ని గుర్తించి జాతీయ పురస్కారానిచ్చి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టర్ ప్రొతిమా, సౌత్ ఇండియన్ పీస్ అంబాసిడర్ డా. అద్దంకి రాజా యోనా, కన్నడ సాహితీ వేత్తలు, కన్నడ రాజకీయ నేతలు పాల్గొన్నారు

- అందోల్ ను ఎడ్యుకేషన్ హబ్ గా మారుస్తా
- కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- బాలికల విద్య ప్రోత్సానికి ప్రత్యేక చర్యలు
- ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన వసతులకోసం ప్రత్యేక చర్యలు
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా
- మునిపల్లి, రాయికోడ్ మండలాలలో మంత్రి సుడిగాలి పర్యటన

# విద్యారంగం అభివృద్ధికి పెద్దపీట





**అందోల్, జనవరి 20 సిరి న్యూస్:** అందోల్ నియోజకవర్గం లోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల మెరుగు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని మునిపల్లి, రాయికోడ్ మండలాలలో మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటించారు. ఈ సందర్భంగా బుదేరాలోని సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ డిగ్రీ పీజీ కళాశాలను మంత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరుగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణం పనులను, డ్రైనేజీ పనులను, క్రీడామైదాన నిర్మాణ పనులను, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను, అంతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. విద్యాసంస్థలు జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని అధికారులను గుత్తేదారులను ఆదేశించారు. నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చడానికి కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాల కల్పన కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో బాలికల విద్య ప్రోత్సాహానికి చర్యలుచేపట్టామన్నారు. అనంతరం తాటిపల్లి గ్రామంలోని కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం పరిశీలించారు. కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులతో పాఠశాల అభివృద్ధిపై మంత్రి చర్చించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను సి ఎస్ ఆర్ నిధులతో చేపడతామన్నారు . కేజీబీవీ పాఠశాలలో వంటగదిని పరిశీలించారు. పాఠశాల విద్యార్థులకు విశాలమైన డైనింగ్ హాల్ నిర్మాణం డిజిటల్ క్లాస్ రూమ్ లో ఏర్పాటు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు అదనపు తర్వాతి గదుల నిర్మాణం పేరెంట్స్ వెయిటింగ్ హాల్ నిర్మాణ పనులను సిఎస్ఆర్ నిధులతో చేపట్టనున్నట్లు మంత్రి విద్యార్థులకు ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి, డీఎస్పీ సత్తయ్య, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.



## బాల సదనం, శిశు గృహ తనిఖీ

**సంగారెడ్డి, జనవరి 20 ( సిరి న్యూస్ )** బాల సదనం ,సఖి కేంద్రం, శిశు గృహ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహన ఉండాలి అన్నారు. అందరూ క్రమ శిక్షణగా ఉండాలి అన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు.మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.



- గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి
- నేటి నుంచి షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి
- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం
- అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి
- ప్రజావాణి కి 56దరఖాస్తులు
- కలెక్టర్ క్రాంతి వల్లూరు

# లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

**సంగారెడ్డి, జనవరి 20 (సిరి న్యూస్ )** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 56 మంది తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి తో కలిసి



జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జిల్లాలోని ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పై ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు.గ్రామ సభలకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్ధిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# క్రీడలతో యువకులకు మానసిక ఉల్లాసం





- పీకేఆర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేసిన "ఖేడ్"ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, జనవరి 20 (సిరి న్యూస్)** : నాగల్ గిద్దా మండల పరిధిలోని కరస్ గుత్తి గ్రామంలో సోమవారం సచిన్ పాటిల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించిన పీకేఆర్ 25వ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేసిన "ఖేడ్" ఎమ్మెల్యే సంజీవ రెడ్డి..అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతో యువకులకు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుర్యం, చెడు ప్రవర్తనాలు, చెడు అలవాట్లు, చెడు వ్యాసనాల నుండి దూరం చేస్తాయని ఆయన అన్నారు. గెలుపోటములు సహజం గెలిచామని ఆనంద పడోద్దు ఓడిపోయం అని బాధ పడొద్దు అని ఎమ్మెల్యే అన్నారు. ఇలాంటి మంచి టోర్న మెంట్నినిర్వహించిన నిర్వహకులకు ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే విజేతలుగా నిలిచిన కరాస్ గుత్తి, గ్రామ వీర హనుమాన్, టీం విజేతలకు మొదటి బహుమతిగా రూ. 21000 రెండవ బహుమతి రూ.11000 అందివ్వడం జరిగింది. వారితో పాటు గంగా రెడ్డి, నాగేందర్ రావ్ పాటిల్, శ్రీకాంత్ పిఎసిఎస్ ఛైర్మెన్ సోపన్ రావు,గుండె రావు పాటిల్, అనిల్ పాటిల్ మాజీ సర్పంచ్లు సంగాన్న న్యాయవాది,నారాయణన్ జాదవ్, జీవన్ రాథోడ్, విజేందర్ రెడ్డి, వీరరెడ్డి, అంబ్రేష్,దత్తు మెట్రి,సంగప్ప,రాఘు,బాలాజీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్స్యూమర్ రైట్స్ జిల్లా ఉపాధ్యక్షురాలిగా శారద



**ఐడిఏ బొల్లారం, జనవరి 20 (సిరి న్యూస్ ):** ప్రపంచ కన్స్యూమర్ రైట్స్ సంస్థ జిల్లా ఉపాధ్యక్షురాలిగా గొల్లగూడ శారదను నియమించారు. సోమవారంనాడు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ ఆమెకి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తమ సంస్థ 4 రాష్ట్రాలలో కార్యకలాపాలు నిర్వహిస్తుందని త్వరలో అన్ని రాష్ట్రాలలో ప్రారంభిస్తామని, వినియోగదారునికి అవగాహనతో పాటు బాధ్యతలు తెలియజేయడం ప్రధాన కర్తవ్యం అని ఆయన పేర్కొన్నారు. తనను జిల్లా ఉపాధ్యక్షురాలిగా నియమించినందుకు వినియోగదారులకు అందుబాటులో ఉంటూ తన సేవలందిస్తాని శారదా తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షురాలు అరుణ, ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, ప్రభాకర్, జ్ఞానేశ్వరి, నవీన్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గజ్వేల్ పట్టణ నూతన కమిటీ



**గజ్వేల్, జనవరి 20 (సిరి న్యూస్):** ఎస్సీ వర్గీకరణ అమలు కోసం గౌ శ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఫిబ్రవరి 07 న హైద్రాబాద్ లో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో సోమవారం రోజు గజ్వేల్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక సమావేశం గజ్వేల్ మండల ఉపాధ్యక్షుడు సంగపురం రవి మాదిగ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంఎస్ పి రాష్ట్ర నాయకులు మైస రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముం ద్రాతి కృష్ణ మాదిగ, జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు, అసెంబ్లీ కన్వీనర్ శనిగారి రమేష్ మాదిగ తదితరులు పాల్గొని గజ్వేల్ పట్టణానికి సంబంధించిన నూతన ఎమ్మార్పీఎస్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

# నేటి నుండి మూడు రోజులపాటు గ్రామసభలు!

### ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా



**శివంపేట్, జనవరి 20(సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సెక్రటరీలతో రివ్యూ మీటింగ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ గుప్తా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోనాగేశ్వర్ గుప్త మాట్లాడుతూ శివంపేట మండలంలోని 37 గ్రామ పంచాయతీలలో ఈనెల 21,22,23, తేదీలలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా సంక్షేమకార్యక్రమాలలో లబ్ధిదారుల ఎంపిక ఏ విధంగా చేయాలో పంచాయతీ సెక్రెటరీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ షిరి పోదిన్ మండల పంచాయతీ అధికారి తిరుపతిరెడ్డి, ఉపాధి హామీ పథకం ఏపీఓ అనిల్ కుమార్, మరియు మండలంలోని వివిధ గ్రామాలపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# చాముండేశ్వరి దేవిని దర్శించుకున్న అడిషనల్ ఎస్పీ



**చిలిపిచేడ్ జనవరి 20(సిరి న్యూస్:**మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండ లంలో శ్రీ చాముండేశ్వరి దేవి 42వ వార్షికోత్సవంలో భాగంగా రెండవ రోజైన సోమవారం నాడు శ్రీ చాముం డేశ్వరి మాత అమ్మవారిని మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ దర్శిం చుకొని అమ్మవారికి ప్రత్యేక పూ జలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చ కులు పూర్ణకుంభంతో స్వాగతం పలి కారు. కార్యక్రమంలో చిలిపిచేడ్ మం డల ఎస్సై నర్సింలు సిబ్బంది దుర్గా ప్రసాద్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలి

### ఖిలాషాపూర్ నుండి ప్రారంభమైన సైకిల్ యాత్ర



**శివంపేట్, జనవరి 20 (సిరిన్యూస్ ):** స్థానిక ఎన్నికల బీసీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలి. బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని జనగామ జిల్లా ఖిలాషాపూర్ నుండి ప్రారంభమైన బీసీ సైకిల్ యాత్రను హిందూ బిసి మహాసభ జాతీయ బత్తుల సిద్దేశ్వర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సైకిల్ యాత్రను జెండా ఊపి ప్రారంభించిన బీసీల ముద్దుబిడ్డ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ రాష్ట్ర నాయకులు బండారి గంగాధర్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా నుండి బీసీ నాయకులు భారీ ఎత్తులో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారుడు వట్టే జానయ్య, అర్జున్, సూర్యరావు పార్వతి వెంకటేశం, అరుణ్, కొంగరి నరహరి , బీసీ రాష్ట్ర నాయకులు బండారి గంగాధర్, శంభోని రాజకుమార్, బండారి సాయి కిరణ్ బిసి నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## ఇళ్లస్థలాల కేటాయించాలని కలెక్టర్ కు వినతి పత్రం

**ఝరాసంగం, జనవరి 26 (సిరి న్యూస్):** మండల పరిధిలోని మాచ్నూర్ గ్రామంలో ప్రభుత్వ భూమినీ ఇండ్లస్థలాకు కేటాయించాలని సోమవారం మాచ్నూర్ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.. గ్రామంలోని పలు వర్గాలకు చెందిన వారికి ఇండ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. సమీపంలోని గ్రామంలోని ప్రభుత్వ భూములో నాలుగు ఎకరాల భూమిలో ఇండ్ల స్థలాలకు కేటాయించాలని కోరారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో కొందరు ప్రభుత్వ భూమిలోకి వెళ్లకుండా తమను అడ్డుకుంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నా

## మాదిగల ఏబిసిడి వర్గీకరణకు అడ్డుపడితే సహించేది లేదు

**హత్నూర, జనవరి 19 సిరి న్యూస్:** ఎస్సీల ఎబిసిడి వర్గీకరణకు అడ్డుపడితే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సాయిలు మాదిగ హెచ్చరించారు. హత్నూర మండలం దౌల్తాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రామ్మూర్తి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాదిగల ఏబిసిడి వర్గీకరణకు మద్దతు తెలిపే వారిని రాష్ట్రం నుంచి బహిష్కరించాలని చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కొందరు స్వార్థపరులే ఏబిసిడి వర్గీకరణకు అడ్డుపడుతున్నారని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వర్గీకరణ తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ కళాకారులు కవులు ఎమ్మార్పీఎస్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.